BHARATH SAMACHAR DIGITAL

1, మార్చి 2026, ఆదివారం

భారత్ సమాచార్

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి: తూల్ల వెంకన్న




**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా**: ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధనకు పునరుంకితుల మవుదామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ.. రిజర్వేషన్లు, హక్కుల సాధన కోసం పోరాట బాటలో అమరులైన ప్రతి ఒక్కరు ఆదర్శనీయులని, వారు వేసిన ఉద్యమ అడుగుజాడల్లో పయనించాలన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నాటి నుంచి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగిన ఉద్యమ పోరాట ఫలితాలను, పరిష్కరించుకున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హెచ్.అశోక్, హెచ్.రవి, హెచ్.మహేందర్, తూల్ల వివేక్, దండంపెల్లి వెంకట సాయిలు, దండంపెల్లి సోమయ్య, శివార్ల కొమురయ్య, చెడుపాక వెంకన్న, ఏర్పుల సరేష్, దండంపెల్లి కొమురయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar